క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



నియామక పత్రం అందిస్తున్న రాజు

కమాన్‌పూర్: గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన కమిటీ సభ్యులు కృషి చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు కోరారు. మండలంలోని గొల్లపల్లె, నాగారం గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. గొల్లపల్లె గ్రామ అధ్యక్షుడిగా బత్తుల అంజి, ఉపాధ్యక్షుడిగా కనుకుంట్ల సదయ్య, ప్రధాన కార్యదర్శిగా చెరగొండ రాజేశం, నాగారం గ్రామ అధ్యక్షుడిగా యాదగిరి రాజయ్య, ఉపాధ్యక్షుడిగా బూస ఎర్రమల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల శేఖర్‌ను నియమించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మల్లయ్య, సాగి శ్రీధర్‌రావు, నాయకులు అన్వర్, మోహన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.50వేల విరాళం



విరాళంతో కొనుగోలు చేసిన వంటసామగ్రి

పాలకుర్తి: మండలంలోని వేంనూర్ గ్రామ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన ఎన్‌ఆర్‌ఐ బోడపటి రాగజ్యోతి–కృష్ణ దంపతులు రూ.50వేల విరాళం అందజేశారు. ఆలయంలో ప్రతి శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎన్‌ఆర్‌ఐ దంపతులు అందించిన విరాళంతో అన్నదాన కార్యక్రమానికి కావాల్సిన వంట సామగ్రి కొనుగోలు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

దుర్గామాత ఆలయానికి విరాళం



విరాళం అందిస్తున్న వైద్యుడు శ్రీనివాస్

ధర్మారం: మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామశివారులో నిర్మిస్తున్న దుర్గామాత ఆలయానికి ఆదివారం సూర్య ఆదిత్య నర్సింగ్ హోం వైద్యుడు శ్రీనివాస్ రూ.10వేలు అందించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఎలగందుల అశోక్ రూ.25వేలు, అదేవిధంగా కిరాణ దుకాణం యజమాని గుంత భాస్కర్ రూ.10వేలు అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సురేందర్‌గౌడ్, అధ్యక్షుడు కొత్త మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇస్త్రీ ధరల పెంపు



ప్రతిజ్ఞ చేస్తున్న సంఘం నాయకులు

సుల్తానాబాద్: రజకుల జీవనోపాధి దెబ్బ తినకుండా ఉండేలా ఇస్త్రీ ధరల పెంపు నిర్ణయించామని రజక సంఘం నాయకులు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ స్థానిక పోచమ్మ గుడి వద్ద స్థానిక రజకులందరూ కలిసి ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి తీర్మానానికి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. బొగ్గులు దొరక్కపోవడంతో పాటు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగినందున దానికి అనుగుణంగా ధరలు పెంచామని ప్రజలు సహకరించాలని కోరారు. రజక సంఘం నాయకులు నిట్టూరు ఓదెలు, నిట్టూరు మైసయ్య నిట్టూరి శ్రీనివాస్, మైలారం మధురయ్య, నిట్టూరు ఆనంద్, నిట్టూరు దీపక్, నిట్టూరు కృష్ణ, కొత్తకొండ శ్రీనివాస్, నిట్టూరి అంజయ్య, చాతల శివ, రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.

యువకులు 2కే రన్‌లో పాల్గొనాలి



2కే రన్ గురించి వివరిస్తున్న పోలీసులు

జూలపల్లి: జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం నిర్వహించే 2కే రన్‌లో యువకులు పాల్గొనాలని జూలపల్లి పోలీసులు వడ్కాపూర్‌లోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామీణ యువత జిల్లా కేంద్రానికి తరలి వచ్చి 2కే రన్‌లో పాల్గొనాలని కోరారు. సర్పంచ్ మాంకాలి తిరుపతి, జెట్టి సతీశ్, హరీశ్, గట్టయ్య, రాజు, శ్రీనివాస్, ఆంజేయులు, పోలీసులు శ్రావణ్ ఉన్నారు.

వీధిదీపాల నిర్వహణలో నిర్లక్ష్యం

- పంచాయతీల నుంచి ప్రయివేట్ ఏజెన్సీకి బాధ్యతలు..
- పట్టించుకోని ఏజెన్సీ
- చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి



రాయదండిలోని వీధి దీపాలు

రామగుండం: రాష్ట్ర ప్రభుత్వం పల్లెలను అభివృద్ధి చేయాలని, సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో పల్లెప్రగతి కార్యక్రమం చేపట్టింది. ఇందులో ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, పచ్చదనం పెంపు, అంతర్గత రహదారులు, వన నర్సరీలు, డంపింగ్ యార్డులు తదితర నిర్వహణ బాధ్యతలు చేపట్టాల్సి ఉంటుంది. గ్రామాభివద్ధితో పాటు గ్రామ ప్రజల నుంచి ఆస్తి పన్ను వసూలు చేసి ఆర్థిక వనరులను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంటుంది. కానీ వీధి దీపాల నిర్వహణలో నిర్లక్ష్యమే కనిపిస్తోందని ప్రజలు వాపోతున్నారు.

నిర్వహణ బాధ్యత ఏజెన్సీకి..

గ్రామంలో వీధి దీపాల నిర్వహణ బాధ్యతలను రెండేళ్ల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ పాలకవర్గాల నుంచి తప్పించింది. ఈ మేరకు వీధి దీపాల కొనుగోలు, నిర్వహణ బాధ్యతలను ప్రయివేట్ ఏజెన్సీ సన్‌రైజ్ ఎలక్ట్రికల్స్ అండ్ ఎనర్జీ సొల్యూషన్స్‌కు అప్పగించారు. ఈ మేరకు గతేడాది ఏప్రిల్‌లో సదరు వీధి దీపాల బాధ్యతలను ప్రయివేట్ ఏజెన్సీకి అప్పగిస్తున్నట్లు గ్రామ పంచాయతీ పాలకవర్గాలు తీర్మానం చేసి ప్రతులను ప్రభుత్వానికి సమర్పించాయి. అయితే ప్రయివేట్ ఏజెన్సీలు వీధి దీపాల నిర్వహణను గాలికి వదిలేశాయి. చెడిపోయిన వీధి దీపాల స్థానంలో కొత్త దీపాలు ఏర్పాటు చేయాలని, లేని ప్రాంతాల్లో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరినా.. పట్టించుకునే వారు లేరు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని వీధి దీపాల నిర్వహణను పట్టించునేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నిధులు రావు, నిర్వహణ లేదు



రెండేళ్ల క్రితమే వీధి దీపాల నిర్వహణ బాధ్యతలు ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఏడాది తర్వాత గ్రామాల వారీగా వీధి దీపాల నిర్వహణ బాధ్యతలను ప్రయివేటుకు అప్పగించేందుకు సుముఖంగా ఉన్నామంటూ తీర్మానం చేసి అప్పగించారు. ఇప్పటికీ సదరు ఏజెన్సీ రాకపోగా వీధిదీపాల నిర్వహణ చేయలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. – ధర్మాజి కృష్ణ, సర్పంచ్, రాయదండి

పాక్షికంగా బాధ్యతలు అప్పగించారు



గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ ప్రయివేటు ఏజెన్సీకి అప్పగించిన విషయం వాస్తవమే. గ్రామాల్లో ఎంపిక చేసిన స్ట్రీట్ లైట్స్‌ను మాత్రమే ఏజెన్సీకి అప్పగించారు. ఏజెన్సీలకు అప్పగించడం ప్రభుత్వ పాలసీ. ఏజెన్సీలు ఎప్పుడు వస్తాయో ప్రభుత్వ నిర్ణయం మేరకు ఆదేశాలు జారీ చేసే అధికారం మా పరిధిలో ఉంటుంది. – భూక్య యాదగిరి, ఎంపీడీవో, అంతర్గాం

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాలు సమర్పిస్తున్న మహిళలు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని తొగర్రాయిలో శ్రీరేణుక ఎల్లమ్మ పట్నాలలో భాగంగా ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటికో బోనం చొప్పున ఊరేగింపుగా వెళ్లి స్థానిక పోచమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాలు, బుధవారం కల్యాణం, పట్నాలు నిర్వహించనున్నట్లు గౌడ సంఘం నాయకులు తెలిపారు. పట్నాల్లో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బోనం ఎత్తుకున్న నల్ల మనోహర్‌రెడ్డి

ఆలయ పునర్ నిర్మాణానికి పూజలు



పూజల్లో కార్పొరేటర్ శ్రీనివాస్

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ మేడిపల్లి గ్రామ పోచమ్మ కొలుపు త్వరలో ఉన్నందున పోచమ్మ గుడి పునర్ నిర్మాణానికి ఆదివారం కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర ఉన్న మేడిపల్లి పోచమ్మ దేవత కొలుపు సందర్భంగా నూతనంగా గుడి నిర్మాణం చేపట్టి, పోచమ్మ కొలుపు, శ్రీలక్ష్మి, భూలక్ష్మి బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవ తీసుకొని సింగరేణి సంస్థ సహకారంతో మేడిపల్లి గ్రామాన్ని అన్నిరకాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో చెప్యాల రామారావు, కేశవరావు, సత్యనారాయణరావు, శ్రీపతిరావు, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦30మందికి ఉచిత కంటి శస్త్రచికిత్స

పాలకుర్తి: బసంత్‌నగర్‌లో ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి తండ్రి సత్యనారాయణ స్మారకార్థం ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన శంకర్ విజన్ సెంటర్ ద్వారా అవసరమున్న వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఏప్రిల్‌లో ప్రారంభమైన విజన్ సెంటర్‌లో రెండునెలల్లో అనేక మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, వీరిలో ఆపరేషన్లు అవసరమున్న 30మందిని గుర్తించామని వివరించారు. ఈ మేరకు ఆదివారం ప్రత్యేక బస్సులో వారిని హైదరాబాద్ నార్సింగ్‌లోని శంకర్ విజన్ ఐ ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆలయ ఫౌండేషన్ సభ్యులు పరికిపండ్ల రాము, కన్నం వెంకటేశ్, కీర్తి నాగార్జున, పుప్పాల దయానందం, భార్గవ్, ఆడెపు సుందర్, తువ్వ శ్రీకాంత్, హరీశ్ పాల్గొన్నారు.

✦సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

పెద్దపల్లిరూరల్: దివ్యాంగులకు ఇస్తున్న పింఛన్ రూ.వెయ్యి పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ముత్యాల రాజయ్య హర్షం వ్యక్తం చేశారు. పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంటలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. నాయకులు సంజీవరెడ్డి, చాంద్, ఫయాజ్, నాగరాజు, మల్లేశం, లక్ష్మయ్య, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

✦వాహనాల తనిఖీ

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మడక, కనగర్తి, శానగొండ, గుంపులలో ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఆయా గ్రామాల మీదుగా కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్ వైపు వెళ్లే వాహనాలను తనిఖీ చేసి లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా విధించారు.

✦గ్రామదేవతలకు మారుకొలుపు మొక్కులు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పందిల్ల గ్రామంలో ఆదివారం గ్రామ దేవతలకు మారుకొలుపు కార్యక్రమం నిర్వహించారు. మహిళలు పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. అర్చకులు నిట్టూరి సతీశ్‌శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

✦వార్షికోత్సవం జయప్రదం చేయండి

సుల్తానాబాద్: సాయిబాబా ఆలయంలో 13న ఉదయం 5 గంటల నుంచి నిర్వహించే వార్షికోత్సవం జయప్రదం చేయాలని ఆలయ కమిటీ వ్యవస్థాపకుడు మాటేటి గట్టయ్య, కమిటీ సభ్యులు జూలూరి అశోక్ కుమార్, పూజారులు ఉప్పర మల్యాల లక్ష్మణశర్మ, గూడ రమేశ్ శర్మ కోరారు.

✦పూర్వ విద్యార్థుల సమ్మేళనం

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2005–06లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పెద్దాపూర్ శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయం వద్ద సమ్మేళనం నిర్వహించారు.

ఆలయాలకు మైక్‌సెట్ అందజేత

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పందిల్ల గ్రామంలో పోచమ్మ తల్లి, పెద్దమ్మతల్లి, హనుమాన్ ఆలయాలకు ఏగోళపు కుమార్‌గౌడ్ ట్రస్ట్ చైర్మన్ సదయ్యగౌడ్ ఆదివారం మైక్‌సెట్లు, డీజే సౌండ్స్ అందజేశారు. సర్పంచ్ దాసరి లావణ్య, ఎంపీటీసీ రావి సదానందం, అర్చకులు సతీశ్‌శర్మ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి



పనులను పర్యవేక్షిస్తున్న వైస్‌చైర్మన్ కుమార్

మంథని: మున్సిపల్ పరిధిలో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించినట్లు మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్ తెలిపారు. గాలివానతో శనివారం సాయంత్రం మంథని–కాటారం రోడ్డులోని డంపింగ్ యార్డులోని చెత్త రోడ్డుపైకి చేరింది. ఈ క్రమంలో రోడ్డుపై చేరిన చెత్తను మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం లోపించకుండా మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని కుమార్ పేర్కొన్నారు.

ఎల్లమ్మ పట్నాలు ప్రారంభం

ఎలిగేడు: ఎలిగేడు మండల కేంద్రంలో శ్రీరేణుక ఎల్లమ్మ పట్నాలు, ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షుడు అడ్డగుంట శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఏగోలపు నాగరాజు, కార్యవర్గసభ్యులు బుర్ర రాజు, అడ్డగుంట రాములు, అడ్డగుంట ఉమాశంకర్, పురుషోత్తం అజయ్, కెక్కర్ల చంద్రయ్య, అడ్డగుంట ప్రదీప్, ఏగోలపు శ్రీనివాస్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

14న పంచాయతీ కార్యాలయం ప్రారంభం



కమాన్‌పూర్ పంచాయతీ కార్యాలయం

కమాన్‌పూర్: కమాన్‌పూర్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు పూర్తి కావడంతో 14న ప్రారంభించనున్నట్లు సర్పంచ్ నీలం సరిత తెలిపారు. నూతన భవన నిర్మాణానికి ఏడేళ్ల క్రితం ఉపాధిహామీ నిధులు రూ.12లక్షలు కేటాయించగా పనులు ప్రారంభించారు. నిధుల కొరతతో పనులు నిలిచిపోయాయి. ఇటీవల రూ.16లక్షలు గ్రామపంచాయతీ నిధులు కేటాయించి టెండర్ పిలవడంతో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఎట్టకేలకు పనులు పూర్తి చేయడంతో ప్రారంభోత్సవానికి సిద్ధమైందని ఆమె చెప్పారు.

ఫుట్‌బాల్ బేబీ లీగ్ విజేత అంతర్గాం



విన్నర్ జట్టుతో అసోసియేషన్ ప్రతినిధులు

రామగుండం: అంతర్గాం ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బేబీ లీగ్ పోటీలు నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన జట్లు పోటీల్లో పాల్గొనగా టీటీఎస్ అంతర్గాం జట్టు విజయం సాధించింది. రన్నర్‌గా అబాది రామగుండం జట్టు నిలిచింది. అనంతరం గెలుపొందిన జట్టుకు అసోసియేషన్ తరఫున బహుమతి ప్రదానం చేశారు. పోటీల నిర్వహణలో జిల్లా ఫుట్‌బాల్ జనరల్ సెక్రటరీ గణపతి, మండల వైస్ చైర్మన్ కోల సంతోష్‌గౌడ్, వెంకట్రావు, విజయ్, అంగోత్ శ్రీనివాస్, గొల్లూరి నరేశ్, కృష్ణమూర్తి, బోకం రాము పాల్గొన్నారు.

కార్మికులు కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలి

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చందర్

గోదావరిఖని: సింగరేణిలో మహిళలకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని, రానున్న ఎన్నికల్లో కార్మికులంతా కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. స్థానిక టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యూనియన్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి కార్మికులంటే సీఎం కేసీఆర్‌కు అమితమైన అభిమానమన్నారు. గత పాలకులు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామకాల పేరుతో వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. కార్మికులకు రూ.10లక్షల వడ్డీలేని రుణంతో పాటు కార్మికుల తల్లిదండ్రులకు వైద్య సదుపాయంతో పాటు అనేక హక్కులు కల్పించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు గండ్ర దామోదర్‌రావు, జహీద్‌పాషా, మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, రత్నమాల, యాదవరెడ్డి పాల్గొన్నారు. పలు యూనియన్లకు చెందిన దార సుశీల, ప్రణీత, హేమలత, మధు, తిరుపతి, ప్రియాంక, అర్చన, భవ్య, సంపత్, ప్రత్యూష యూనియన్‌లో చేరారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- పీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణారావు



మాట్లాడుతున్న విజయరమణారావు

సుల్తానాబాద్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నాన్చుడు ధోరణి సరికాదని పీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆరోపించారు. పట్టణంలోని 8, 9వ వార్డులో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్లలో పెద్దపల్లి ఎంత అభివృద్ధి చెందిందని ప్రశ్నించారు. వరిధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తిప్పలు పడుతున్నారన్నారు. మానేరు నుంచి ఇసుక తోడేసి భూగర్భజలాలు అడుగంటేలా చేసిన నాయకులను ప్రజలు గ్రామాల్లోకి రానివ్వొద్దని కోరారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ధరణి రద్దు చేసి ధరణిలో రానివారికి విచారణ చేసి పట్టాలు అందిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్యగౌడ్, అంతటి అన్నయ్యగౌడ్, మినుపాల ప్రకాశ్‌రావు, సాయిరి మహేందర్, దన్నాయక్ దామోదర్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీశ్, ఎండీ నిషాద్ రఫీక్, సంజీవ్, ఎండీ మొబిన్, నోముల శ్రీనివాస్‌రెడ్డి, పన్నాల రాములు, చింతల రాజు, దున్నపోతుల రాజయ్య, ఎండీ మతీన్, అమిరిశెట్టి రాయలింగు, తిరుపతి, కుమార్ కిషోర్, ఉట్ల ప్రశాంత్, తొర్రికొండ ప్రభాకర్, బావు రాజేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సన్మానం



సన్మానిస్తున్న విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులను జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య సమక్షంలో సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు, నాయకులు సంబారావు, శ్రీమాన్, మల్లయ్య, ధనుంజయ్, సురేశ్‌గౌడ్, మోహన్, సారయ్య, సంపత్, అవినాష్, వీరేశం, తిరుపతి పాల్గొన్నారు.

పోస్టుమార్టం గది మరమ్మతు పనులు ప్రారంభం

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి పోస్టుమార్టం గది మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి తెలిపారు. వర్షాకాలంలో ఆస్పత్రికి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నందున పోస్టుమార్టం గది మరమ్మతు కోసం పై విభాగం కూల్చివేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు అధికారుల సహకారంతో మరమ్మతు చేసి ప్రజలకు త్వరలో అందుబాటులోకి తీసుకువస్తామని సూపరింటెండెంట్ తెలిపారు.

వార్డు కమిటీలతో కాంగ్రెస్ బలోపేతం

సుల్తానాబాద్: వార్డు కమిటీలతో కాంగ్రెస్ మరింత బలోపేతం అవుతుందని కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ అన్నారు. పట్టణంలోని ఆరో వార్డులో ఆదివారం స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పార్టీ అధ్యక్షుడిగా న్యాతరి దేవేందర్, ఉపాధ్యక్షుడిగా ఆరెపల్లి కిరణ్, ప్రధాన కార్యదర్శిగా ఆరెపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కోట రాకేశ్, ఉపాధ్యక్షుడిగా ఆరెపల్లి సునీల్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల రాజేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్యగౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, కుమార్, కిషోర్ పాల్గొన్నారు.

డప్పు కళాకారులకు కాలిగజ్జెలు అందజేత

జూలపల్లి: మండలంలోని అబ్బాపూర్ గ్రామానికి చెందిన ఒగ్గు డప్పు కళాకారులకు జెడ్పీటీసీ, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మన్, సేవాదళం జిల్లా అధ్యక్షుడు, ఎంపీటీసీ దండె వెంకటేశం ద్వారా ఆదివారం కాలి గజ్జెలు అందజేశారు. సింగిల్‌విండో వైస్‌చైర్మన్ పసునూటి శ్రీనివాస్, తెలంగాణ మాల మహానాడు అధ్యక్షుడు నల్లాల కనకరాజు, నాయకులు మహేశ్, కొమ్ము రాజేశం, గన్ను నర్సింహరెడ్డి, పెద్దిరెడ్డి కిష్టరెడ్డి, అంజిరెడ్డి, గాండ్ల చెంద్రయ్య, నర్సయ్య ఉన్నారు.

ఎమ్మార్సీ పక్కనే మురికి కూపం



రామగుండం: పట్టణంలోని మండల విద్యావనరుల కార్యాలయం పక్కన ఉన్న మురికి కూపంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. సమీప కాలనీ నుంచి చేరుతున్న నీటితో కుంటగా ఏర్పడి అక్కడే నీరు నిలుస్తోంది. ఫలితంగా గరిష్ట ఉష్ణోగ్రతల నేపథ్యంలో వేడిని తాళలేక పందులు, పశువులు అందులోనే సేద తీరుతున్నాయి. దీంతో దుర్వాసన, దోమల బెడదతో విధుల్లో ఉండలేక పోతున్నామంటూ సిబ్బంది వాపోతున్నారు. అదేవిధంగా సమీప నివాసాల వారు కూడా దుర్వాసన, దోమలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక కార్పొరేటర్ స్పందించి చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు.